నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

మంగళవారం 17 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 17, 2023
NAGARKURNOOL
పేజీలు : 12
PAGES



అచ్చంపేటలో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజుకు స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు

వివరాలు IV లో..



జడ్చర్ల పట్టణంలో నిర్మించిన వంద పడకల దవాఖాన



విశాలంగా మారిన జడ్చర్ల-మహబూబ్‌నగర్ రహదారి



పందిరి గుట్ట వద్ద ఉన్న మిషన్‌భగీరథ నీటిశుద్ధి కేంద్రం

# జడ్చర్ల.. ప్రగతి ఖిల్లా

- అభివృద్ధికి కేరాఫ్‌గా మారిన నియోజకవర్గం
- సీఎం కేసీఆర్ నేతృత్వంలో రూ.కోట్ల నిధులతో ప్రగతి పరుగులు
- రహదారుల విస్తరణతో తొలగిన ఇబ్బందులు
- దవాఖానలతో చేరువైన వైద్య సేవలు
- మినీట్యాంక్‌బండ్‌లు, పార్కులతో ఆహ్లాదకర వాతావరణం
- 'ఉదండాపూర్'తో మారనున్న దశ
- ఫలించిన ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి కృషి

ఉమ్మడి పాలనలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న జడ్చర్ల నియోజకవర్గం నేడు ప్రగతికి ఖిల్లాగా మారింది. సీఎం కేసీఆర్ నేతృత్వంలో మంత్రి కేటీఆర్ సహకారంతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నిధుల వరద పారించారు. రూ.కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టడంతో రూపురేఖలు మారాయి. రోడ్ల విస్తరణ, కూడళ్ల సుందరీకరణ, పార్కుల ఏర్పాటుతో నూతన సొబగులు అద్దుకున్నది. రూ.30 కోట్లతో వంద పడకల వైద్యశాల, బస్తీ దవాఖానలు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలలో అధునాతన పరికరాలు ఏర్పాటు చేయడంతో పేదలకు వైద్యం చేరువైంది. మినీట్యాంక్‌బండ్ వద్ద వాకింగ్ ట్రాక్, సేద తీరేందుకు కుర్చీలు, పిల్లల కోసం ఆటవస్తువులు సమకూర్చడంతో ఆహ్లాదకర వాతావరణం నెలకొన్నది. పల్లెలు, పట్టణాల్లో మౌలిక వసతులు కల్పించారు. మన ఊరు-మన బడి కింద పాఠశాలల్లో అన్ని రకాల సదుపాయాలు సమకూర్చారు. జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి పరుగులు పెట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పీఆర్ఎల్ఐలో భాగంగా నిర్మిస్తున్న ఉదండాపూర్ రిజర్వాయర్‌తో రైతులు, ప్రజల దశ మారనున్నది.

- జడ్చర్ల/జడ్చర్ల టౌన్, అక్టోబర్ 16

# దోపిడీదారులంతా ఒక్కటయ్యారు..

- నన్ను ఓడించేందుకు కుట్రలు చేస్తున్నారు..
- అచ్చంపేటలో మూడోసారి విజయం సాధిస్తాం..
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- అచ్చంపేటకు భారీగా తరలివచ్చి స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

8



విజయసంకేతం చూపుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

# శ్రీశైలంలో.. దసరా సంబురాలు

- బ్రహ్మచారిణీగా భ్రామరి దర్శనం
- మయూరంపై ఊరేగిన ముక్కంటీశుడు
- అలరించిన కళాకారుల విన్యాసాలు, నృత్యాలు
- అలంపూర్‌లో కనులపండువగా వేడుకలు

8




శ్రీశైలంలో బ్రహ్మచారిణీదేవిగా దర్శనమిస్తున్న భ్రమరాంబిక



మాట్లాడుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# కులవృత్తుల బలోపేతానికి కృషి

- సీఎం కేసీఆర్‌కు అండగా నిలబడదాం
- మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- కల్వకుర్తిలో ఎరుకలి సంఘం సమ్మేళనం

8